www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శనివారం 06, జూన్ 2024 పేజీలు : 4



2లో

## సకాలంలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ఐటీడీఏ పీవో కే.రాహుల్

# ప్రతి దశలో రైతులకు అండగా..

- నారు మడి నుంచి పంట అమ్మకం వరకు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి
- రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





2లో..

నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

• ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)



### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల

## కఠినంగా వ్యవహరించాలి

- సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ అక్షరం న్యూస్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ స్థాయిలో మెరిసిన గిరి బిడ్డ..

- ఇండియా అథ్లెటిక్స్ క్యాంపుకు భద్రాచలం గిరిజన గురుకులం విద్యార్థిని
- భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే చాన్స్
- పడిగే ఇందును అభినందించిన ఉన్నతాధికారులు
- సర్వత్రా వెల్లు వెత్తుతున్న హర్షాతిరేకాలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ : సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదన్నది సామెత. ఈ విద్యార్థిని విషయంలో అదే జరిగింది. మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ గిరి బిడ్డ క్రీడల్లో విశేషంగా రాణించింది. ఏకంగా భారత కోచింగ్ క్యాంప్ కే సెలెక్ట్ అయింది. ఈ అరుదైన అవకాశం గిరిబిడ్డ పరమైంది.భద్రాచలం గిరిజన గురుకులం పిల్లలు చదువులోనే కాదు.. క్రీడల్లో కూడా విశేషంగా రాణిస్తున్నారు. గతంలో అనేకమంది గిరిజన గురుకులం విద్యార్థినిలు వివిధ క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో తమ ప్రతిభాపాటవాలు చాటగా తాజాగా మరో విద్యార్థిని అథ్లెటిక్స్ లో విశేష నైపుణ్యం కనపరిచి భారత దేశ కోచింగ్ క్యాంపుకు ఎంపికవటం గమనార్హం.

మిగతా2 లో..

### ఎరువుల అక్రమ రవాణా...

## అరికట్టే వారేరి?

- మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా అక్రమ వ్యాపారం
- దన్నసరి సొసైటీలో అడ్డు అదుపు లేకుండా బరితెగింపు...
- అడిగే వారే లేరంటూ ధీమా...
- తెలిసి ఇన్ని...తెలియక మరెన్నో...
- తీవ్ర స్థాయిలో నష్టపోతున్న రైతన్నలు...

2లో





### ఎస్సీ ఇండస్ట్రీస్ 2018 -2022లోని సబ్సిడీలను

## తక్షణమే విడుదల చేయాలి

- దళితుల హక్కులు సాధించేంతవరకు డి.హెచ్.పీఎస్ పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుంది
- జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా కార్యదర్శి :సలిగంటి శ్రీనివాస్

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్షరం న్యూస్: ఎస్సీ ఇండస్ట్రీస్ 2018 -2022లో సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలని, దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులలో అర్హులులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, దళిత వాడల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రతి ప్రైవేట్

మిగతా2 లో..

# ప్రతి దశలో రైతులకు అండగా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది, పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు, తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్ధతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు. వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి సమాధానాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, , రైతులు తదితరులు ఉన్నారు.

## సకాలంలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్షరం న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సూచనల మేరకు సంబంధిత యూనిట్ అధికారులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన పనుల పురోగతి త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్, పి వి టి జి మరియు ఆర్ సి ఓ గురుకులం విభాగాల యూనిట్ అధికారులతో కమిషనర్ సూచించిన పనుల పురోగతిపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, గురుకులం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం అడ్మిషన్లు పూర్తి కావాలని, ఇంకా ఏమైనా సీట్లు మిగిలి ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనము తయారు చేయడానికి కుక్ లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి, ఏ టి డి ఓ ల పరిధి వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అలాగే విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడానికి గ్రూపు మహిళలను సంప్రదించి త్వరితగతిన యూనిఫామ్ కుట్టించి విద్యార్థులకు అందించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాల, వసతిగృహాలలో ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు ప్రత్యేకించి ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని ఫారెస్ట్ ఏరియాలో పరిధిలో జరుగుతున్న పనులకు సంబంధించి ఏమైనా అడ్డంకులు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి పెట్టుకోవాలని ఆయన అన్నారు. కమిషనర్ సూచించిన ప్రతి అంశం సీరియస్ గా తీసుకొని సంబంధిత అధికారులు వారికి సంబంధించిన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వెంటనే అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వరరాజు, పి వి టి జి అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుల ముందస్తు అరెస్టు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 5 (అక్షరం న్యూస్):** నేడు నిరుద్యోగుల మార్చ్ టీజీపీఎస్సీ ముట్టడి హైదరాబాదులో కార్యక్రమం ఉన్నందున రాజన్న సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులను అర్ధరాత్రి సిరిసిల్ల పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ గ్రూపు పోస్టులు సంఖ్య పెంచాలని గ్రూపు 1 మెయిన్స్ కు 1:100 నిష్పత్తి పాటించాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని మెగా డీఎస్సీ ఇవ్వాలని జీవో 46 రద్దు చేయాలని నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ యువత పోరుబాట పట్టిందని దీనికిగాను భారత రాష్ట్ర సమితి మద్దతు తెలిపిందని అన్నారు. ఇందులో భాగంగానే నిరుద్యోగులు హైదరాబాదులో మార్చుకు వెళ్లకుండా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సిరిసిల్ల జిల్లా ముఖ్య నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి ముందస్తు అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొంతులు చించుకున్న ప్రశ్నించే గొంతులు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులు కంచర్ల రవి గౌడ్ ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం వెన్నంటి ఉండి వారికి న్యాయం జరిగే వరకు నిరుద్యోగుల పక్షాన పోరాడుతామని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయనవారు జిల్లా నాయకులు సబ్బానీ హరీష్, మట్టే శ్రీనివాస్, ఒగ్గు అరవింద్, వావిలాల సాయి, శ్రీనివాస్, చోటు, సాయి దీపక్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రైతులు



**చొప్పదండి /కరీంనగర్, జులై 05 (అక్షరం న్యూస్ ):** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గోపు దామోదర్ రెడ్డి ధర్మారెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాపరెడ్డి ఎరుకలి తిరుపతి గౌడ్,మేకల రాములు,గుండె వెంకటేష్,రామడుగు రాజయ్య,ఎర్రం మల్లారెడ్డి, నీలి కొమురయ్య, పొలవేని చందు , రమేష్ దీకొండ చందు, రాజయ్య బొమ్మరవేని నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్థాయిలో మెరిసిన గిరి బిడ్డ..

(మొదటి పేజీ తరువాయి)

మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఈ అరుదైన అవకాశాన్ని గిరి బిడ్డ దక్కించుకోవటం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాచలం పట్టణంలోని గిరిజన గురుకులంలో పడిగే ఇందు పదవ తరగతి చదువుతోంది. ఐదవ తరగతిలోనే ఈ గురుకులంలో చేరింది. చిన్నప్పటినుంచే క్రీడల పట్ల మక్కువ చూపిన ఈ విద్యార్థిని అనేక పోటీల్లో పాల్గొని తన క్రీడా ప్రతిభా పాటవాలు చాటింది. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన నేషనల్ అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొని 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, డిస్క్ త్రో క్రీడాంశాల్లో తన సత్తా చాటింది. ఎన్.ఐ.డి.జే.ఏ. ఎం–24 కు కోచింగ్ క్యాంపుకు సెలెక్ట్ అయింది. భారతదేశంలో ఇటువంటి కోచింగ్ క్యాంపులు ఐదు రాష్ట్రాల్లో నిర్వహిస్తుండగా. భోపాల్ కోచింగ్ క్యాంపుకు ఈ విద్యార్థిని సెలెక్ట్ కావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నుంచి అండర్ 14 విభాగంలో పడిగే ఇంద్ కు ఈ అవకాశం లభించింది. 15 రోజులపాటు సాధన ఈ కోచింగ్ క్యాంపుకు ఇందు బయలుదేరి భూపాల్ కు వెళ్ళింది. ఈ గిరిజన విద్యార్థిని చదువుతోపాటు ఆటల్లో కూడా చిన్నప్పటి నుంచి రాణిస్తోంది. హైదరాబాదులో జరిగిన ఈఎంఆర్ఎస్ జాతీయ క్రీడల్లో పడిగే ఇందు ఛాంపియన్ గా నిలవడం గమనార్హం. ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) క్రీడా పోటీలు కిన్నెరసాని, ఉట్నూరులో జరగగా ఈ విద్యార్థిని అండర్ 14 విభాగంలో ఇండివిడ్యువల్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకుంది. లక్ష్మీదేవి పల్లి గట్టుమల్లె గ్రామానికి చెందిన ఈ గిరిజన విద్యార్థిని తల్లిదండ్రులు సత్యనారాయణ, అనిత. వీరు గిరిజన వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. వీరికి ముగ్గురు కుమార్తెలు కాగా, పడిగే ఇందు మొదటి కుమార్తె. భారత కోచింగ్ క్యాంపుకు గిరిజన విద్యార్థిని ఎంపిక పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు .భద్రాచలం గిరిజన గురుకులంలో పదో తరగతి చదువుతున్న పడిగా ఇందు భూపాల్ లో నిర్వహిస్తున్న ఇండియా అథ్లెటిక్స్ కోచింగ్ క్యాంపుకు పడిగా ఇందు సెలెక్ట్ కావడం పట్ల సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ , గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వరరాజు , స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ , భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం దేవదాస్ , గిరిజన గురుకులం సొసైటీ అధికారులు పడిగే ఇందును ఎంతగానో మెచ్చుకున్నారు. ఈ కోచింగ్ క్యాంపులో రాణించి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని వారు ఆకాంక్షించారు. గిరి బిడ్డ క్రీడల్లో రాణించటం సంతోషం : తుమికి వెంకటేశ్వరరాజు, ఆర్సిఓ, గిరిజన గురుకులం.. గిరి బిడ్డలు చదువుతోపాటు క్రీడల్లో రాణించటం సంతోషకరమని గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు పేర్కొన్నారు. అథ్లెటిక్స్ లో భారత కోచింగ్ క్యాంపుకు సెలెక్ట్ అయిన పడిగే ఇందును. శుక్రవారం భద్రాచలం గిరిజన గురుకులంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆర్సిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందు గిరిజన పిల్లలకు ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరారు. ఈ అభినందన కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం దేవదాసు మాట్లాడుతూ తమ గిరిజన గురుకులంలో చదువుతున్న విద్యార్థిని ఇందు. భారత కోచింగ్ క్యాంపుకు ఎంపిక కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకులం పీఈటి రాములమ్మ, కోచ్ ఎల్.కవిత, పిడి ఏ పార్వతి, బి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 5 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు ఈరోజు భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు 5000 వేల రూపాయలు విలువగల నోట్ బుక్స్ అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,ప్రధానోపాధ్యాయులు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఇండస్ట్రీస్ 2018 -2022లోని సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలో 25శాతం సీట్లు దళితులకు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలని, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలి ఇవ్వాలని, దళితులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు సీలింగ్ యాక్టింగ్ తొలగించాలని, దళితులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కరిషే రత్నకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి, కొచ్చర్ల జోసెఫ్, కర్లపూడివీరన్న , చిరంజీవి, భాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, దార్ల లక్ష్మి, సునీత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అక్రమ రవాణా... అరికట్టే వారేరి?

(మొదటి పేజీ తరువాయి)



**మహబూబాబాద్/కేసముద్రం/ అక్షరం న్యూస్:** కేసముద్రం మండల కేంద్రంలోని దన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.సబ్సిడీపై రైతులకు అందించాల్సిన యూరియా అక్రమ వ్యాపారుల చేతులలోకి వెళ్ళిపోతుంది.చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.కేసముద్రం మండల కేంద్రంలో అక్రమ ఎరువుల తరలింపు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది.బ్లాక్ లో అక్రమ వ్యాపారం సాగుతున్న చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబ్ ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.సొసైటీల ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు యూరియా బస్తాకు రూ.270కి విక్రయిస్తుంది.అయితే అక్రమ వ్యాపారులకు సొసైటీల నుండి వందలాది యూరియా బస్తాలను తరలించి రైతులకు సుమారు రూ.300 నుండి 320 రూపాయలకు విక్రయిస్తూ అక్రమ సొమ్ము చేసుకుంటున్నారు.సబ్సిడీ పై విక్రయించల్సిన యూరియా బస్తా బ్లాక్ లో అధిక ధర పలుకడంతో రైతులు సతమతమవుతున్నారు.మండలంలోని పలు సొసైటీలలో ఇదే తంతు కొనసాగుతుందని దీంతో యూరియా బస్తాలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.సొసైటీలలో రైతులకు అరకొర యూరియా బస్తాలను ఇస్తూ అక్రమ వ్యాపారులకు వందలాది బస్తాలను తరలిస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు సొసైటీ వద్దకు ఆధార్ తీసుకెలితేనే యూరియా ఇస్తారు మరి అక్రమ వ్యాపారులకు ఇవేవి వర్తించవట.దీంతో యూరియా అత్యవసరం ఉండటంతో రైతులు గత్యంతరం లేక ఎక్కువ ధరకు కొనుగోలు చేసి నష్ట పోతున్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు అటు ధరలు రాక,కొంత పకృతి విపత్తుల వల్ల భారీగా పంట నష్టాలు జరుగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరోవైపు నకిలీ విత్తనాలు అక్రమ వ్యాపారుల చేత మోసపోతు గోసపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ సబ్సిడీలపై ఎరువులను అందిస్తుంది.కానీ ప్రభుత్వ యంత్రాంగం మాత్రం అక్రమ వ్యాపారాన్ని అడ్డుచేయలేకపోతున్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని ధన్నసరి సొసైటీలో పెరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టాలని పలువురు రైతులు అధికారులను వేడుకుంటున్నారు.బరితెగిస్తున్న దన్నసరి సొసైటీ అధికారులపై ఉన్నతాధికారులు ఉక్కు పాదం మోపాలంటున్నారు.మండల కేంద్రంలో అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు వేడుకుంటున్నారు.మరి అధికారులు స్పందించి చర్యలు చేపడతారా లేదా చూసి చూడనట్లు వదిలేస్తారా వేచి చూడాల్సిందే మరి.

## మృతుడి కుటుంబానికి చేయూత



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 05(అక్షరం న్యూస్):** పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ భీమదేవరపల్లి మండలంలో గత కొంత కాలంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా భీమదేవరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొర్రె కనకయ్య కుటుంబానికి శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. నిరుపేదలకు ఆసరాగా నిలుస్తూ, పెద్ది వెంకటనారాయణ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సదానందం, మాచర్ల కుమారస్వామి, మాచర్ల సదానందం, చాగంటి వెంకటేశ్వర్లు, ఎలుక పెల్లి శ్రీనివాస్, బొల్లంపల్లి రవి, లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 05 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె బస్టాండు వద్ద శుక్రవారం వాహన తనిఖీలు చేస్తుండగా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీనీ మానకొండూర్ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హెచ్ పి 38హెచ్ 1389 నెంబర్ గల లారీ ద్వారా వరంగల్ ఎర్రగట్టు కెనాల్ నుండి నాందేడుకు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని లారీని సీజ్ చేసి వరంగల్ కరీమాబాద్ కు చెందిన తడక సతీష్, లారీ డ్రైవర్ జమీల్ సయ్యద్ హైమద్ , క్లీనర్ విటల్ కుశాల్ రావులను అదుపులోకి తీసుకుని బియ్యానికి ఆర్గనైజర్ చేస్తున్న వరంగల్ పోచంమైదాన్ కు చెందిన జన్ను అనిల్ తో సహా నలుగురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.

## నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

**- కుక్కలకి ఉచిత ఆంటీ రాబిస్ టీకాలు**
**- పశు వైద్యాధికారిని డాక్టర్ మాలతి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 05(అక్షరం న్యూస్):** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్బంగా నేడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి భీమదేవరపల్లి పశు వైద్య కేంద్రంలో కుక్కలకి ఉచిత ఆంటీ రాబిస్ టీకాలు వేనున్నట్లు పశువైద్యాధికారిని డాక్టర్ మాలతి తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జంతువులు అంటే ఇష్టపడని వారు ఉండరని,వాటితో మానవులకి విడదీయలేని అనుబంధం ఏర్పడిందని, పాలు ,మాంసం, రక్షణ కోసం మానవుడు వాటిపై ఆధారపడుతున్నాడని అన్నారు. కుక్కల నుండి రేబిస్ వ్యాధి గోజాతి, మనుషులకు సంక్రామించే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.ముఖ్యంగా పెంపుడు జంతువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటికీ సకాలంలో టీకాలు వేయించడం వల్ల వాటి నుండి వ్యాధిని అరికట్టవచ్చున్నారు. ఏటా జులై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ డే ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకి ఆంటీ రేబిస్ టీకాలు వేయడం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పెంపుడు కుక్కలని భీమదేవరపల్లి పశు వైద్యశాల ఆసుపత్రికి తీసుకువచ్చి, ఉచిత ఆంటీరేబిస్ టీకాలు వేయించాలని కోరారు.

## వాడ బలిజ సేవా సంఘం సమావేశానికి తరలిరావాలి

**-రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్**



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 5/అక్షరం న్యూస్:** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈనెల ఏడవ తేదీ ఆది వారం ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వాడబలిజ సేవా సంఘం సమావేశం జరుగు తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామో దర్ శుక్రవారం తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండు జిల్లాలకు నూతన జిల్లా,మండల కమిటీల ఏర్పాటుకు ఎన్నికలు నిర్వ హిస్తున్నామని అన్నారు.రెండు జిల్లాల నుండి కుల సంఘ పెద్దలు,విద్యావంతులు, యువకులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. జిల్లా,మండల కమిటీల ఎన్నికకు సహకరించాలని కోరారు.

## గోదావరిఖనిలో కొనసాగుతున్న బిజెపి అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం



**జ్యోతి నగర్ జులై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో. రామగుండం కార్పొరేషన్ లో(10) పదో డివిజన్ కోదండ రామాలయం టెంపుల్ ఆవరణలో, మార్కండేయ కాలనీ 26వ డివిజన్ పరిధిలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు లిశ్యామప్రసాద్ ముఖర్జీలి వర్ధంతి మరియు జయంతి ఉత్సవాలని పురస్కారించుకొని బిజెపి జాతీయ శాఖ ఉత్సవాలను నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగినది. దానిలో భాగంగా నరేంద్ర మోడి పిలుపు మేరకు లిఅమ్మ కోసం ఒక మొక్కలి కార్యక్రమ ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి-పోషం హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంధ్యారాణి మాట్లాడుతూ లిడాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీలి గారు స్వతంత్ర భారత రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యుడు, గొప్ప విద్యావేత్త, మహోన్నత దేశ భక్తుడు, జాతీయ వాదానికి, జాతీయ సమైక్యతకు మారుపేరు అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన మహనీయుడన్నారు. అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భారతమాత ముద్దుబిడ్డ, ఆమహనీయునికి ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామనీ అన్నారు. ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చెలేగా,నహీ చెలేగా అని వారు ఇచ్చిన నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారనీ గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత.ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత అని అన్నారు. వారు ఇచ్చిన నినాదాన్ని దృష్టిలో ఉంచుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు చెయ్యడం జరిగిందనీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పక్షోత్ర కార్యక్రమ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి క్యాతం వెంకటరమణ, మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి, జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, బిజెపి సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్,సులువ లక్ష్మీ నరసయ్య, మహవాది రామన్న,మడికొండ శీను, బూడిది రమేష్. మాదాసి సుధాకర్. కుంభాల రాజు,అంతర్గాం మండల అధ్యక్షులు బాణాల స్వామి, శక్తి కేంద్రం ఇంచార్జి మామిడి వీరేశం, అందే రాజకుమార్, గుర్రం సురేష్,బుంగ మహేష్, బోండాల విశ్వనాథ్, భూత అధ్యక్షులు చాతర్ల చంద్రయ్య, కాటారం నరసయ్య, ఎర్రబెల్లి కనకయ్య , పెద్దపల్లి రాజేశం,బిజెపి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**ములుగు/వాజీడు వెంకటాపురం/జులై 5/అక్షరం న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు మండల వైద్యాధికారి మధుకర్ అన్నారు.శుక్రవారం జగన్నాధపురం, నాగారం, ప్రగల్లపల్లి గ్రామాలలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటిని సందర్శించి మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్, విషజ్వరాల పై ప్రజలకు అవగాహన కల్పిం చారు.దోమలు వ్యాప్తి చెందకుండా మురుగు నీటి కాలువలు,నీటి గుంతలు,నీటి నిల్వలు ఉన్నచోట తిమోపాస్ మందును చల్లించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.కాచి చల్లార్చిన నీటిని వాడుకోవాలని సూచించారు.వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లిం చారు.దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని అన్నారు.భోజనానికి ముందు సబ్బుతో చేతులను శుభ్ర పరుచు కోవాలని చెప్పారు.వీధి కుక్కల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధి కారిణి గ్యానస,పర్యవేక్షకులు కోటిరెడ్డి,సహాయ కులు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్,ఛాయాదేవి,ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన చేసిన అదనపు కలెక్టర్

**- గ్రామస్థాయిలో విద్య, వైద్యం,వ్యవసాయం, బలోపేతానికి సంబంధిత అధికారులు కృషి చేయాలి**
**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/జూలై 5(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని శుక్రవారం నాడు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రం రైతు వేదికలో లిసంపూర్ణత అభియాన్ పథకం (నీతి అయోగ్) ద్వారా నిర్వహించే కార్యక్రమంలో లిముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లేనిన్ వత్సాల్ టోప్పోలి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పథకంలో భాగంగా ఎంపికైనందున, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలల వ్యవధిలో క్షేత్రస్థాయిలో (5) థీమ్స్ హెల్త్ అండ్ న్యూట్రిషన్, విద్య, వ్యవసాయం, అంతర్గత అభివృద్ధి, తదితర అంశాలపై (40) ఇండికేటర్స్ లలో సంబంధిత శాఖలు సమన్వయంతో అన్ని ప్యారామీటర్స్ లలో లక్ష్యాల సాధనకు పనిచేయాలనీ తెలిపారు, అంతక ముందు కస్తూరిబా , ట్రైబల్ వెల్ఫేర్, హాస్టలను తనిఖీ చేసి పిల్లలతో మాట్లాడారు, త్రాగు నీరు, మరుగు దొడ్లు, కరెంట్, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు, గంగారం రైతు వేదిక ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటారు, రైతు వేదిక ఆవరణంలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ, ఐకెపి, శాఖ, తదితర శాఖలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలు, పిల్లలు, పోషక ఆహారాలపై వివిధ స్కిట్ రూపకాల ద్వారా ప్రదర్శనలు ఇచ్చారు, విద్య, వైద్యం, అంగన్వాడి, సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను, పిల్లలను సన్మానించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ ఏడి అభిమన్యుడు, హార్టికల్చర్ ఏడి మరియాన్న, డిపిఓ హరిప్రసాద్, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, ఉపవైద్యాధికారి డాక్టర్ అంబరీష్, ఎంపీడీవో అప్పారావు, ఏబిఎఫ్ శ్రీనాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడే పరిష్కరించిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 26వ డివిజన్ సాధన నగర్, శ్రీ దుర్గా కాలనీ, వెంకటేశ్వర కాలనీ, దుర్గా నగర్, శివనగర్, కేశవ్ నగర్ తో పాటు పలు విధులు గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పరిష్కరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజాపాలన అందించే దిశగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ సాధన నగర్, శ్రీ దుర్గా కాలనీ, దుర్గా నగర్, వెంకటేశ్వర కాలనీ, శివనగర్ కేశవ్ నగర్, తో పాటు పలు ఖాళీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట నగర మేయర్ అనిల్ కుమార్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రామగుండం తాసిల్దార్ కుమార్ స్వామి సంబంధిత అధికారులు ఉన్నారు. లిడివిజన్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే సూచించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు 100 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు గ్రామం నగరానికి సుందరంగా తీర్చే దిద్దినందుకు అధికారులతో పాటు డివిజన్ ప్రజలు సహకరించాలని కోరారు అంతర్గత రోడ్లతో పాటు డ్రైనేజీలు మురుగుదొడ్లు మంచినీటి వ్యవస్థను మెరుగుపరచాలన్నారు అలాగే ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను



అందించడం జరుగుతుందనీ అన్నారు. ప్రతి ఇంటికి మంచి ఇంటికి సమస్యను పరిష్కరించాలని వర్షాకాలంలో మురికి కాలువలు ముందస్తుగా క్లీన్ చేయాలని ప్రతిరోడు మరియు డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ ప్రతి వాడాలో చదరం లేకుండా చెత్త వేయడానికి చితకుడిని ఏర్పాటు చేయాలి మున్సిపాల్ అధికారం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిం ˇల్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఎన్టిపిసి హెచ్ఆర్ అధికారులు ఆర్ ఎస్ సి ఎల్ అధికారులు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పెంటర్ మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మౌలిక సదుపాయల కల్పనే ధ్యేయం



**- మున్సిపల్ చైర్మెన్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ పనుల నిర్మాణ కోసం రూ. 48.5 లక్షలు, సీసీ సిసి రోడ్ అభివృద్ధి కోసం రూ. 120.6 లక్షలు, ఎలక్ట్రికల్ పనుల కోసం రూ. 32 లక్షలు, 13 వ వార్డు పోచమ్మ టెంపుల్ కాంపౌండ్ వాల్ నిర్మించడానికి రూ. 25లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనుల కోసం రూ. 104 లక్షలు, 13వ వార్డు లో గల క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనుల కోసం రూ. 130 లక్షలు, పార్క్ అభివృద్ధి కొరకు 122 లక్షలు కేటాయించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు తమ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ దివ్య జ్యోతి, మేనేజర్ రమేష్, ఏఈ సంజయ్ కుమార్, టీపీఓ సంతోష్ సింగ్, అకౌంటెంట్ విరస్వామి, ఇతర శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అమావాస్యను పురస్కరించుకొని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** అన్నం పరబ్రహ్మ స్వరూపమనిఅన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరిఅన్నారు. మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో అన్నదాన కార్యక్రమంను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి అసోసియేషన్ సెక్రటరీ దేవిశెట్టి శ్రీధర్, బుక్క బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంటర్ విద్యార్థినిపై అఘాయిత్యం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** అత్తాపూర్ లో రేప్ కేస్. ఇంటర్ స్టూడెంట్ పై బీటేక్ విద్యార్థి అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం శివరాంపల్లిలో నివసించే ఇంటర్ విద్యార్థిని వివాహం చేసుకుంటానని చెప్పి అమ్మాయిపై ఓ బీటెక్ విద్యార్థి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ మేరకు విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్ కోర్టు ఫోక్సో కేసులో ముద్దాయికి పది సంవత్సరాల జైలు శిక్ష, పది వేల జరిమానా

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** శంషాబాద్ కి చెందిన మైనర్ బాలికను హుడా కాలనీకి చెందిన జర్పుల శివ నమ్మించి మోసం చేసి లైంగిక దాడికి పాల్పడిన కేసులో రాజేంద్రనగర్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి పి. ఆంజనేయులు నేరం రుజువు కావడంతో ముద్దాయికి పది సంవత్సరములు జైలుశిక్ష పది వేల రూపాయిల జరిమానా విధించారు. 2017 లో ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేంకటేశ్వర రెడ్డి తమ వాదనలను వినిపించారు. ఈ సందర్భంగా తప్పు చేసే వారిపైన కోర్టులు కఠినమైన నిర్ణయాలను తీసుకుంటామని న్యాయమూర్తి తెలిపారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు



**- బల్వంత్‌రెడ్డి ఇంట్లో సోదలు నిర్వహిస్తున్నాము**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏఈ బల్వంత్‌రెడ్డి రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. కేసు వివరాలను శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ఆవరణలో మీడియాకు వెల్లడించారు. ఆదర్శ్ నగర్ సీసీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేశాడు బిల్లు మంజూరు కోసం ఏఈ బలవంత్ రెడ్డి కాంట్రాక్టర్ ముజఫర్ ఉద్దీన్ ను 24000 డిమాండ్ చేశాడు. కాంట్రాక్టర్ 15000 ఇచ్చేందుకు అతను అంగీకరించాడు విషయం మొత్తం ఏసీబీ అధికారులకు కాంట్రాక్టర్ ముజఫర్ ఉద్దీన్ తెలిపాడు. ప్రభుత్వ అధికారులు పనులు చేసేందుకు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ ఈ మేరకు ఏసీబీ అధికారులు చాకచక్యంగా ఏఈ బల్వంత్‌రెడ్డిని పట్టుకున్నారు. బల్వంత్ రెడ్డి ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.